నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
మంగళవారం
24 డిసెంబర్
2024
పేజీలు 8
గుంటూరు
పల్నాడు





# పట్టణాల్లో త్రాగునీటి సరఫరాకు ప్రణాళిక

- పురపాలక శాఖ మంత్రి పొంగులేటి నారాయణ వెల్లడి
- వీధి దీపాల నిర్వహణ పక్కాగా ఉండాలి
- రాష్ట్రస్థాయి వర్క్ షాప్ లో పురపాలక శాఖలో పాల్గొన్న మంత్రి
- ప్రతి వ్యక్తికి 135 లీటర్ల మంచినీరు అందించాలి
- వర్క్ షాప్ లో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్లు, ఇంజనీర్లు
- 20 రోజుల్లో మున్సిపాలిటీలో సమస్యలపై ప్రణాళిక రూపొందించాలి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

రాష్ట్ర వ్యాప్తంగా రానున్న మూడు సంవత్సరాల్లో పట్టణ ప్రాంతాల్లో త్రాగునీరు సరఫరా , మురుగునీరు, వరద నీరు పారుదల, రహదారులు , వీధి దీపాల సమస్యల వల్ల ప్రజలకు ఇబ్బందులు లేకుండా కనీస మౌలిక సౌకర్యాలు పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యాలు నిర్దేశించారని రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. సోమవారం ఆచార్య నాగార్జున యూనివర్సిటీ డైక్ మెన్ ఆడిటోరియంలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని పట్ణణాల్లో మంచినీటి సరఫరా, మురుగునీరు, రహదారులు, వరదనీరు, వీధీదీపాల వంటి మౌలిక సౌకర్యాల కల్పన అభివృద్ధి పనులపై మున్సిపల్ కమిషనర్లు , ఇంజినీర్లకు నిర్వహించిన రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ లో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, రాష్ట్ర పురపాలక శాఖ కార్యదర్శి కన్నబాబు, రాష్ట్ర మెప్మా ఎండీ, సీడీఎం ఇన్చార్జి ఎన్ తేజ్ భరత్, విశాఖపట్నం కమిషనర్ సంపత్ కుమార్, గుంటూరు కమిషనర్ పులి శ్రీనివాసులు, కాకినాడ కమిషనర్ భావన తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీలలో 16 నగరపాలక సంస్థల్లో ప్రతి వ్యక్తికి 135 లీటర్ల మంచినీరు అందించడంతోపాటు పూర్తిస్థాయిలో మురుగునీరు, వరద నీరు పారుదల వ్యవస్థ, రహదారుల అభివృద్ధి, వీధి దీపాల ఏర్పాటుకు అనుగుణంగా డీపిఆర్లు సిద్ధం చేసేందుకు వర్క్ షాప్ ను నిర్వహించడం జరిగిందన్నారు. వర్క్ షాప్ లో చర్చించి ఆమోదించిన మార్గదర్శకాలు ప్రకారం 20 రోజుల్లో పురపాలక శాఖ అధికారులు పట్టణాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు డిపిఆర్లు సిద్ధం చేసి ప్రభుత్వానికి అందిస్తారని వీటిని కేంద్ర ప్రభుత్వాన్ని పంపించి నిధులు మంజూరుకు చర్యలు తీసుకుంటామన్నారు. పనులు ప్రారంభించిన మూడు సంవత్సరాల్లో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యం నిర్దేశించారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2014-19 కాలంలో మున్సిపల్ శాఖ పనితీరు అద్భుతంగా ఉందని, తదుపరి వచ్చిన ప్రభుత్వ సమగ్ర ఆర్థిక విధానం లేకుండా వ్యవహరించడం వలన ప్రస్తుతం ఖజానా ఖాళీ అయిందని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి పనులు చేపట్టే కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించలేక పోవడం వలన అభివృద్ధి పనుల్లో జాప్యం ఏర్పడుతుందన్నారు. సిఎఫ్ఎంఎస్ కి గత ప్రభుత్వం ప్రజల సొమ్ము షుమారు రూ.3200 కోట్లు తరలించారన్నారు. పట్టణాల్లో వేగవంతంగా అభివృద్ధి పనులు నిర్వహించేందుకు ఏప్రిల్ మొదటి తేదీ నుంచి మున్సిపాలిటీ ఆదాయాన్ని సి ఎఫ్ ఎం ఎస్ ద్వారా కాకుండా మున్సిపాలిటీలే నిధులు ఖర్చు చేసుకునేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెసులుబాటు కల్పిస్తూ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. అమరావతి రాజధాని నిర్మాణంకు రూ.62 వేల కోట్ల అంచనాలతో ప్రతిపాదనలు సిద్ధం చేశామని, అందులో తొలివిడతగా వచ్చే నెల నుండి షుమారు రూ.47 వేల కోట్లతో అమరావతి నిర్మాణ పనులను చేపట్టడానికి కార్యాచరణ సిద్ధం చేశామన్నారు. రాష్ట్రంలోని 28 లక్షల మంది స్వయం సహాయక సభ్యుల ఆదాయాలను రానున్న కాలంలో రెట్టింపు చేయడానికి ముఖ్యమంత్రి అలోచన చేస్తున్నారని, అందు కోసమే గతంలో ఎన్నడూ లేని విధంగా మెప్మా విభాగానికి ఐఏఎస్ అధికారికి భాధ్యతలు కేటాయించామన్నారు. ఇళ్ల నిర్మాణ విధానంలో దేశంలో రోల్ మోడల్ గా నిలిచిన టిడ్కో గృహాలలో నివసించే వారిలో 10 శాతం మందికి సదరు ప్రాంతంలోనే జీవనోపాదులు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పట్టణ ప్రణాళిక విభాగంలో అనేక మార్పులు తీసుకురావడం ద్వారా నిబంధనలను సరళీకృతం చేస్తున్నామన్నారు. అందు కోసం పట్టణ

మిగతా 3వ పేజీలో

# కూరలు వండలేం..!!

- పెరిగిన ధరలతో వంటింటి బడ్జెట్ భారం
- గుడ్లు తినలేం
- ఇక్కట్ల పాలవుతున్న వినియోగదారులు
- నిప్పువుతున్న ఉప్పు పప్పు ధరలు
- ఈ ధరలు కట్టడి చేసేదెవరు
- బియ్యం పిరుమాయే

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

కూరగాయల ధరలు భగ్గు మంటున్నాయి. దీంతో మార్కెట్ కి వెళ్తే వినియోగదారుడి జేబులు ఖాళీ అవుతున్నాయి. దీంతో కూరలు వండలేని పరిస్థితి దాపురించింది. ఏం కొనగ లం.. ఏం తినగలం అంటూ సామాన్య ప్రజానీకం వాపోతోంది. ఒక ప్రక్క దు లేనివిధంగా బియ్యం ధర మండిపోతోంది. మరో ప్రక్క గుడ్ల ధర చూసి గుడ్లు తేలేసే పరిస్థితి ఏర్పడింది. ఉప్పు పప్పు నూనె ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఈ పరిస్థితి సామాన్యులకు మింగుడు పడటం లేదు. పెరిగిన కూరగాయల ధరతో అన్నం ముద్ద గొంతు దిగటం లేదు. అనేకమంది పేదలు మెతుకులు తిని, సాంబారు తాగి కడుపు నింపుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అధిక ధర అయినా మార్కెట్ కి వెళ్లి కేజీ కూరగాయలు కొంటే అక్కడ వ్యాపారం తూకంలో మోసాలు చేస్తూ ఎడాపెడా వాయించేస్తున్నారు. పెరిగిన కూరగాయల ధరలతో అన్నం ముద్ద దిగడం లేదు. వంటింటిలో ప్రైలు వేగడం లేదు. కూరలు ఉడకడం లేదు. పేద, మధ్య తరగతి ఇళ్లల్లో పచ్చడి, చారు నీళ్లతోనే కడుపు నింపుకుం టున్నారు. కార్తీక మాసంలో సైతం లేని విధంగా ధరలు మండిపోతుండటంతో ప్రజలు గగ్గోలు పెడుతున్నాయి. కిలో రూ.20 నుంచి రూ .60 వరకు

మిగతా 3వ పేజీలో





# సమగ్ర సమాచారం సిద్ధం చేయండి

**అధికారులను ఆదేశించినజిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు - ముఖ్యమంత్రి పర్యటనపై సమీక్ష**

**నరసరావుపేట, మేజర్ న్యూస్**

ముఖ్యమంత్రి జిల్లా పర్యటనలో భాగంగా నిర్వహించే గ్రామ సభలో అవసరమయ్యే సమగ్ర సమాచారాన్ని క్రమ పద్ధతిలో క్రోడీకరించి సిద్ధంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు అధికారులను ఆదేశించారు. పులిపాడు గ్రామంలోని స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. స్థానిక ప్రజా ప్రతినిథులు, అధికారులు సమన్వయం చేసుకుని ముఖ్యమంత్రి చేతుల మీదుగా పింఛన్ అందుకునే లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. గ్రామ సభ కోసం స్థానిక ప్రభుత్వ పాఠశాల సమీపాన ఉన్న ఖాళీ స్థలాన్ని ప్రాథమికంగా ఎంపిక చేశారు. హెలీ ప్యాడ్ నుంచి గ్రామ సభ ప్రాంగణం వరకూ రహదారులకు మరమ్మతులు చేయాలన్నారు. గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ పర్యటనలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, ఆర్డీవో మురళీ కృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి మురళి, డీపీవో విజయ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# "వార్తకు స్పందన"

**"పులిపాక పాఠశాల విద్యార్థులకు పట్టెడన్నం కరువాయే..!"**

**వార్తపై డిఈఓ స్పందన - పాఠశాల పరిస్థితులపై విచారణ..**

గుంటూరు మేజర్ న్యూస్ : నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమైన "పులిపాక పాఠశాల విద్యార్థులకు పట్టెడన్నం కరువాయే..!" మధ్యాహ్న భోజనం నిధులు గోల్ మాల్?, మధ్యాహ్న భోజనంలో గుడ్లు మిస్..., పారిశుధ్య పరిసరాలను పట్టించుకొని హెచ్. ఎం.... ధ్వని కాలుష్యంతో విద్యార్థుల అగచాట్లు, ఆటపాటలకు అంతరాయమేనా.. అనే శీర్షికలతో ప్రచురితమైన వార్త పై గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి సి.వి.రేణుక సదరు పాఠశాల ప్రధానోపాధ్యాయుల నుండి వివరణ కోరినట్లు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.పై విషయాలపై కోరిన నివేదిక ప్రకారం మధ్యాహ్న భోజనానికి సంబందించిన బియ్యం ఇవ్వడం, మెనూ ప్రకారం వండుతున్నారో లేదోనని జాగ్రత్తగానే పర్యవేక్షిస్తునట్లు తెలిపారన్నారు. అలాగే వడ్డనను ఇద్దరు ఉపాద్యాయులు పర్యవేక్షిస్తున్నారని, భోజనాన్ని ఉపాధ్యాయులు రుచి చూస్తున్నారని, రుచితో, శుచిలో ఏ మాత్రం తక్కువ లేదని వెల్లడించారన్నారు. ఇక గుడ్డు విషయానికి వస్తే గత నాలుగు రోజులుగా గుడ్లు రావడం లేదని ఏజెన్సీ వారికి తెలియజేయగా, ది.20-12-2024 రాగానే అదే రోజు విద్యార్థులకు ఇచ్చారన్నారు. ఇంకనూ ఏజన్సీ గుడ్లు సరఫరా సరిగా చేయనందుకు ఎందుకు పెనాల్టీ విధించ కూడదో తెలియచేయమని సంజాయిషీ కోరినట్లు తెలిపారు. పారిశుధ్యం విషయానికి వస్తే శానిటరీ పనులు చేయడానికి ఒకరు, ఊడ్చుడానికి ఇద్దరు ఉన్నారని. ఇక పాఠశాల ముందున్న డ్రైనేజీ కాలువ పొంగడం గురించి, డ్రైనేజీ మరమ్మత్తులో వుంది మాటిమాటికి పొంగుచున్నదని ఈ విషయం మున్సిపాలిటీ వారికి తెలియజేయడం జరిగిదన్నారు. జీఎంసీ వారు కూడా పూడికను తీయిస్తున్నారని తెలియజేశారన్నారు. పిల్లలు భోజనం ఇంటి నుండి తెచ్చుకుంటారనే విషయం వాస్తవం కాదని, అన్వర్ అనే 7వ తరగతి విద్యార్థికి పేగు ఆపరేషన్ అవడం వలన ప్రధానోపాధ్యాయుల అనుమతి ద్వారా భోజనం ఇంటి వద్ద నుండి తెచ్చుకుంటున్నాడని, పత్రికలో వచ్చిన వార్త వాస్తవం కాదని ప్రధానోపాధ్యాయుల వారు తెలిపారని జిల్లా విద్యాశాఖాధికారి సి.వి. రేణుక తెలిపారు.

## నూతన బిల్లు కాపీని ప్రజాసంఘాలు ఆధ్వర్యంలో దగ్ధం చేసి నిరసన..



**గుంటూరు మేజర్ న్యూస్ :** జాతీయ అగ్రికల్చర్ మిషన్ పేరుతో వ్యవసాయ మార్కెటింగ్ దెబ్బతీసే విధంగా నూతన బిల్లు కాపీ ను గుంటూరు కలెక్టరేట్ ముందు సోమవారం రైతు, కార్మిక, ప్రజాసంఘాలు ఆధ్వర్యంలో దగ్ధం చేసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో లో రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి, రైతు కూలీ సంఘం నాయకులు ఉల్లిగడ్డ నాగేశ్వరరావు, రైతు సంఘం నాయకులు పాశం రామారావు, జొన్న శివశంకర్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు, కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు జగన్నాథం , కృష్ణ, విటల్ రెడ్డి, కార్మిక సంఘాలు నాయకులు హనుమంతరావు,కె.శ్రీనివాసరావు, మహమ్మద్ షష్టి,కోటేశ్వరి, బాలరాజు, రామారావు, సాంబిరెడ్డి, వెంగళరెడ్డి, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఢిల్లీ రైతాంగ పోరాట ఫలితంగా మూడు వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు పరిచిన కేంద్ర ప్రభుత్వ నరేంద్ర మోడీ ఇదే చట్టాలను దొడ్డిదారిన వివిధ పేర్లతో మరల యావత్తు రైతాంగాన్ని దెబ్బతీసే విధంగా నూతన చట్టాలను తీసుకురావడం చాలా దుర్మార్గమైన ఆలోచన అన్నారు. వ్యవసాయ ఉత్పత్తి లను కార్పొరేటర్ పరం చేసేందుకు "నేషనల్ పాలసీ ఫ్రేమ్ వర్క్ ఆన్ అగ్రికల్చర్ మార్కెటింగ్" పేరుతో పెద్ద కుట్రతో నూతన చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. అదేవిధంగా మద్దతు ధరలు కల్పించాలని, ఇతర రైతాంగ సమస్యలకు ఢిల్లీ సరిహద్దు శంభు బోర్డర్లో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులపై కేంద్ర ప్రభుత్వం, హర్యానా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలు తీవ్రమైన అణిచివేత చర్యలు సాగిస్తుందన్నారు. ఈ రైతులు పై అక్రమంగా కేసులు పెట్టి, మహిళా రైతులతో సహా వందలాది మంది రైతులను అరెస్ట్ చేసి జైల్లో నిర్బంధించిందన్నారు. ఈ పరిస్థితుల నుండి సామరస్య వాతావరణ కల్పించాలని ఆలిండియా రైతు నాయకులు జగజ్జీత్ సింగ్ దల్లేవాల్ గత 20 రోజుల నుండి నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు.

# సైబర్ నేరాలపై సమరం





**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో గుంటూరు శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిర్లో సైబర్ నేరాలు 2024, పై సోమవారం. అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ లిసైబర్ మోసాలకు గురవటానికి ప్రధాన కారణం దురాశ అన్నారు. సైబర్ నేరగాళ్ల నుండి ప్రజల నగదును కాపాడటమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. అని చెప్పారు. ఈరోజుల్లో సైబర్ నేరాల నేరాల బారిన పడి నష్టపోతున్నవారు ఎందరో ఉంటున్నారు. సైబర్ నేరగాళ్లు చిన్న - పెద్ద, ఆడ - మగ, యువకులు - ముసలి వాళ్లు, పేద- ధనిక, ఉద్యోగులు, వ్యాపారులు, కూలి పనులు చేసుకునే వాళ్ళు, గృహిణిలు అనే తేడా లేకుండా ఎక్కడో ఒక చోట ఎవరో ఒకరిని మోసం చేస్తూ నే ఉన్నారని చెప్పారు. పేదల కష్టార్జితాన్ని కాజేస్తూనే ఉన్నారు. చాలామంది సైబర్ మోసానికి గురైన గాని బయటకు చెప్పుకోలేక తమలో తాము సతమతమవుతున్నారు. అటు మానసికంగా, ఇటు ఆర్థికంగా ఎంతో కృంగిపోయి ఏమి చేయలేని స్థితిలో ఉండిపోతున్నారు. ఇటువంటివారు ముందస్తు సైబర్ మోసాల పట్ల అవగాహన కలిగి ఉంటే ఆ మోసాలకు గురయ్యే అవకాశం ఉండదు, ఒక వేళ గురైనా వాటిని ధైర్యంగా ఎలా ఎదుర్కోవాలో తెలుసు పోవాల్సిన ఆవశ్యకత ఉందని చెప్పారు. కావున ప్రజలకు సైబర్ మోసాల పట్ల అవగాహన కల్పించేందుకు సైబర్ వేలార్, సైబర్ సెక్యూరిటీ మేళా - 2024 అనే సైబర్ మోసాల పట్ల అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసామని ఎస్పీ చెప్పారు. లిసైబర్ నేరగాళ్ల వలలో పడి ప్రజలు తమ నగదునుడబ్బును కోల్పోకుండా వారిని చైతన్య పరచడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. అన్నారు. సైబర్ నేరగాళ్లు ఎక్కువగా మద్య వయస్కుల వారిని, రిటైర్డ్ అయిన వారిని ఎంపిక చేసుకుంటూ వారిని మోసం చేస్తూ వస్తున్నారు. దీనికి ప్రధాన కారణం వారిలో సైబర్ మోసాలు , సాంకేతిక పరిజ్ఞానం పట్ల సరైన అవగాహన లేకపోవడం వల్ల అనేకమంది త్వరగా సైబర్ మోసానికి గురయ్యే ప్రమాదాలు ఏర్పడుతున్నాయి అన్నారు. ఈ సైబర్ మోసాలకు గురయ్యే వారిలో చాలామంది తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలి అనే ఆశ కలిగివుండటం. ట్రేడింగ్ యాప్ లలో పెట్టుబడులు పెట్టడం, లాటరీ టికెట్ల లింకులు, ప్రైజ్ మనీ లింకులు, జాబ్ ఆఫర్ లింకులు నొక్కడం, వ్యాపార భాగస్వామ్య ఆశ కల్పించి ముందస్తు పెట్టుబడులు పెట్టించడం ఈ తరహా సైబర్ మోసాలను. ఆయన ఉదహరించారు మనం ఏదైనా ప్రమాదానికి గురైనప్పుడో, చనిపోయినప్పుడో, లేదా వృద్ధాప్యంలో ఉన్నప్పుడో మనకు గానీ మన కుటుంబ సభ్యులకు గానీ ఉపయోగపడే విధంగా ఒక బీమా పాలసీని తీసుకోవడం సర్వసాధారణం కానీ ఒక ప్రముఖ ఇన్సూరెన్స్ కంపెనీ సైబర్ మోసాలకు సంబంధించి ప్రత్యేకంగా ఒక బీమా పాలసీని కూడా తీసుకొని వచ్చిందంటే సైబర్ మోసాలు ఎంత ప్రమాదకర

**▶ ముందస్తు అవగాహనతోనే సాధ్యం**
**▶ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ గారి**

స్థాయిలో ఉన్నాయో ఇట్లే చెప్పవచ్చన్నారు. కావున ఈ సైబర్ మోసాల పట్ల ఎంత ఎక్కువ అవగాహన కలిగి ఉంటే మనం ఆ మోసాలకు గురవకుండా ఉంటామని. ఎస్పీ చెప్పారు. ప్రజలు ఎప్పుడైనా సైబర్ నేరానికి లేదా మోసానికి గురైనప్పుడు వెంటనే 1930 అనే జాతీయ సైబర్ భద్రత సెల్ టోల్ ఫ్రీ నంబర్లో సంప్రదించి, తమకు జరిగిన మోసం గురించి తెలియచెప్పి, బయటపడటానికి తగిన సహాయాన్ని పొందవచ్చు అన్నారు అదే సైబర్ మోసాల పట్ల అవగాహన కలిగి ఉంటే అసలు సైబర్ మోసాలకు గురయ్యే అవకాశమే ఉండదని ఆయన చెప్పారు. సైబర్ నేరాలలో ఎక్కువగా బ్యాంక్ లావాదేవులు ఉంటాయి కనుక ఎప్పుడైనా సైబర్ నేరం మోసానికి గురి అయితే వెంటనే దగ్గరలోని బ్యాంకు వద్దకు వెళ్లి మీ ఖాతాకు సంబంధించిన లావాదేవీలు నిలిపివేయలని వారికి తెలియపరచాలి. అదేవిధంగా దగ్గర్లోని పోలీస్ స్టేషన్కు వెళ్లి సైబర్ మోసం జరిగిన తీరును వివరించి, దాన్ని ఎదుర్కోడానికి తగిన సహాయాన్ని పొందాలి.

ఈ 1930 జాతీయ సైబర్ భద్రత సెల్ టోల్ ఫ్రీ నెంబర్ అనేది కేవలం సైబర్ మోసం జరిగిన తర్వాతనే మనకు సహాయం అందిస్తారు. అదే దగ్గరలోని బ్యాంక్ మరియు పోలీస్ స్టేషన్ వారు ఐతే సైబర్ నేరానికి గురవకుండా ఉండడానికి తగిన అవగాహన కల్పిస్తారు.

ఎవరైనా ఎప్పుడైనా మీ బ్యాంకు ఖాతా వ్యాలిడిటీ అయిపోయింది, మీ బ్యాంక్ ఖాతా కేవైసీ పునరుద్ధరించుకోవాలి, ఏటీఎం పిన్ మార్చుకోవాలి, ఇంటర్నెట్ బ్యాంకింగ్ పాస్వర్డ్ మార్చుకోవాలి, పాన్ కార్డు బ్యాంక్ ఖాతాలు జత పరచుకోవాలి అంటూ మెసేజ్లు గాని ఫోన్ కాల్స్ గాని చేస్తే తొందరపడి వారికి మీ బ్యాంకు ఖాతా వివరాలను ఇవ్వవద్దు. వాళ్లు సైబర్ నెరగాళ్లు అయి ఉంటారు కావున వెంటనే మీరు దగ్గరలోని బ్యాంకు అధికారుల వద్ద దీని గురించి విచారణ చేయాలి. మీ బ్యాంకు గాని, మరీ ఏ ఇతర బ్యాంకులు గానీ ఎప్పుడూ కూడా మీ బ్యాంకు ఖాతాకు సంబంధించిన వివరాలను ఫోన్లో గాని, మెసేజ్ రూపంలో గానీ అడగవు అని ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాల నీ. ఎస్పీ స్పష్టం చేశారు ప్రస్తుతం ఎంతోమంది మోసపోతున్న ఈ సైబర్ మోసాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండి మీ తోటి వారికి అవగాహన కల్పించి ఎవరూ కూడా ఈ సైబర్ మోసాల/ నేరాల బారిన పడకుండా చేయాలని ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మా పోలీస్ వారితో పాటు డాక్టర్స్, గోల్డ్ మర్చంట్స్, కిరణ మర్చంట్, మెడికల్ షాప్స్, బార్ అండ్ రెస్టారెంట్, హెూటల్స్, లారీస్, మిర్చి యాడ్ షాప్స్ అండ్ వర్కర్స్, ఫ్రూట్స్, ఫ్లవర్స్, వెజిటబుల్స్ మర్చంట్స్, అడ్వకేట్స్ బార్ అసోసియేషన్లను, మహిళా పోలీసులు, ఆశ వర్కర్లు, అంగన్వాడీలు మొదలగు వారిని భాగస్వాములు చేస్తున్నామన్నారు.

విద్యార్థులు కూడా ఈ సైబర్ మోసాలు,నేరాల పట్ల తమ చుట్టుపక్కల వారికి అవగాహన కల్పించాలన్నారు. వారికి ప్రత్యేకంగా సైబర్ మోసాల పట్ల అవగాహన గురించి లఘు చిత్ర పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీల్లో మూడు కాలేజీల విద్యార్థిని - విద్యార్థులు విజేతలై మొదటి మూడు స్థానాలను కైవసం చేసుకోగా,ప్రోత్సాహక బహుమతిగా నాలుగవ కాలేజీ విద్యార్థులను ఎంపిక కూడా చేయడం జరిగినది. వీరికి ఎస్పీ ప్రధానవక్త పాటిబండ్ల.ప్రసాద్ చేతుల మీదుగా నగదు బహుమతులను, ప్రశంసా పత్రాలను. అందజేశారు ఈ సందర్భంగా ప్రధాన వక్త పాటిబండ్ల. ప్రసాద్ మాట్లాడుతూ..

సైబర్ మోసాల పట్ల అవగాహన గురించి ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని చేపట్టడం మొట్టమొదటిసారిగా ఇక్కడే చూస్తున్నాను.సైబర్ మోసాల పట్ల ప్రజలకు కల్పించాలని సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఎస్పీ గారికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు

సైబర్ నేరాలు రెండు రకాలుగా ఉన్నాయి. ఆర్థికమైనవి,సామాజికమైనవి. సైబర్ నేరాలు ఎక్కువగా ఆన్లైన్ వేదికగా యువతను ఆకట్టుకొని వారిని బెదిరించి నగదు కాల్ చేస్తున్న సందర్భాలు ఎక్కువగా వెలుగులోకి వస్తున్నాయి. దీనికి కారణం ఉద్యోగ ఆశలకు లోనవ్వడం, అపరిచిత వ్యక్తులతో ఆన్లైన్ స్నేహం చేయడం, తెలియని వారితో వ్యాపార లావాదేవులు కొనసాగించడం మొదలగునవి. ఈ కోవలోకి వస్తావని చెప్పారు. ఈ రోజుల్లో మనం షాపింగ్ మాల్స్ కి వెళ్ళిన, ఏదైనా హెూటల్స్ కి లేదా రెస్టారెంట్లకు వెళ్లిన అక్కడ మన వివరాలను గాని మన ఫోన్ నెంబర్లు గాని సాధారణంగా ఇస్తూ ఉంటాం. సైబర్ నేరగాళ్లు ఆ డేటాను తీసుకుని వారు కొంతమందిని ఎంపిక చేసుకొని వారికి ఫోన్లు చేసి బెదిరించటమో లేదా ఏదైనా ఆశ చూపించడమో లేదా కంగారు పెట్టడం వంటి వివిధ పద్ధతులలో సైబర్ మోసాలకు పాల్పడుతూ ఉంటారు. ఎవరైనా ఎప్పుడైనా సైబర్ మోసానికి గురైనట్లయితే వెంటనే ఒక గంటలోపే 1930 నెంబర్ కు ఫోన్ చేసి తమకు జరిగిన సైబర్ మోసాన్ని వివరించి తద్వారా తమ బ్యాంకు ఎకౌంటు నగదు లావాదేవీలను నిలిపి వేసే విధంగా చేసుకోవచ్చు. అలా కాకుండా ఆలస్యం చేసినట్లయితే సైబర్ నేరగాళ్లు ఎన్నో ఎకౌంట్లను ఉపయోగిస్తారు కావున నగదును వెంటనే బదిలీ చేసుకుంటారు. మహిళలు ఆడపిల్లలను ఎవరైనా ట్రోలింగ్ చేసిన, ఫోటోలను మార్ఫింగ్ చేస్తాము అని బెదిరించిన భయపడకుండా వెంటనే దగ్గరలోని పోలీస్ స్టేషన్ను ఆశ్రయించాలని సూచిస్తున్నాము. మీ స్నేహితుడైన మిమ్మల్ని మోసం చేయొచ్చు లేదా నమ్మకంగా ఉండకపోవచ్చు కానీ పోలీసు వారు మీ వివరాలను గోప్యంగా ఉంచి మీకు భరోసా ఇస్తారు.బిఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు అదనపు ఎస్పీలు జివి రమణమూర్తి ఏ హనుమంతు ఎస్సైలు, సిఐలు, పలువురు పోలీసులు పాల్గొన్నారు.

## అమిత్ షాను కేంద్ర మంత్రివర్గం నుండి భర్తరఫ్ చేయాలి



**పెదకాకాని, మేజర్ న్యూస్:-**

కేంద్ర హెూం శాఖ మాత్యులు అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను తీవ్రంగా అవమానించినందుకు కేంద్ర మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని సోమవారం పెదకాకాని తహసిల్దార్ పి. కృష్ణకాంత్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గ కాంగ్రెస్ కో-ఆర్డినేటర్ గాదే నాగేశ్వర రావు, పొన్నూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు అందే దిలీప్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పెద్దవరంలో జాతీయ రైతు దినోత్సవం



**నూజెండ్ల, మేజర్ న్యూస్:**

మండలంలోని పెద్దవరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో సోమవారం జాతీయ రైతు దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రైతుల వేషధారణలో ఉపన్యసించి ఆకట్టుకున్నారు. హెచ్‌ఎం ఘంటా నాగేశ్వరరావు మనం రోజు తింటున్న ఆహారం మన వద్దకు ఎలా వస్తుందో దశలవారీగా వివరిస్తూ రైతుల ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేశారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం అని ఆహారాన్ని ఒక్క మెతుకు కూడా వృధా చేయకూడదని తెలిపారు. మనకు ఆహారాన్ని అందిస్తున్న రైతును గౌరవించాలని, వారికి మనకు చేతనైన సహాయాన్ని అందించాలని విద్యార్థులకు తెలియజేశారు. చివరిగా పాఠశాల ఆయాను, మధ్యాహ్న భోజనం వండి అందిస్తున్న ఏజెన్సీ వారిని విద్యార్థులచే గౌరవింపజేసి నూతన వస్త్రాలను బహూకరించారు. కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులకు, విద్యార్థులకు, ఆయాకు ఎం డి ఎం వంట వారికి మిఠాయిలు పంచారు. రైతు దినోత్సవ శుభాకాంక్షలు మరియు ముందుగా క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మాచవరం వెలుగు కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు

### - జిల్లా అధ్యక్షురాలు రజిని



మాచవరం, మేజర్ న్యూస్

మాచవరం మండల వెలుగు కార్యాలయంలో ఆఫీసు సిబ్బంది మండల సమైక్య గ్రామ సమైక్య ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ యామని రామారావు హాజరై మాట్లాడుతూ అందరూ కలిసి సెమ్మి క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం అభినందనీయమని ఆయన అన్నారు. వెలుగు జిల్లా సమైక్య అధ్యక్షు రాలు కోయ రజిని మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అన్ని పండగల తో పాటు వెలుగు కార్యాలయంలో క్రిస్మస్ వేడుకలు జరుపుకోవాలని సాంప్రదాయకంగా జరుగుతుందని ఆమె అన్నారు.ఇన్చార్జి ఏ.పి.ఎం సీతారామయ్య మాట్లాడుతూ మానవాళి అందరూ జరుపుకునే పండుగ క్రిస్మస్ అని ముందుగా జరుపుకునేది సెమీ క్రిస్మస్ అని ఆయన అన్నారు. కొమ్ము రవి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ పండుగను జరుపుకుంటారని ఆయన అన్నారు. మానవాళిని రక్షించుటకు ఏసుక్రీస్తు జన్మించారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా వెలుగు కార్యాలయంలో క్రిస్మస్ కేకును కట్ చేసి పంచారు. ఈ కార్యక్రమంలో సిసి నాగరాజు వెలుగు సిబ్బంది రాదా మండల, గ్రామ సమైక్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నారాయణతో రిజిస్ట్రార్ భేటీ



**ఏ ఎన్ యు/ పెదకాకాని, మేజర్ న్యూస్:-**

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయానికి వచ్చిన రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పి. నారాయణ ను విశ్వవిద్యాలయ ఇన్చార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం మర్యాదపూర్వకంగా కలిశారు. మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలెప్మెంట్ అనే అంశంపై జరిగిన వర్క్ షాప్‌లో పాల్గొనేందుకు ఆయన సోమవారం యూనివర్సిటీకి వచ్చారు. ఈ సందర్భంగా ఆయనను రిజిస్ట్రార్ హెూదాలో మర్యాదపూర్వకంగా కలిసి వర్సిటీకి ఆహ్వానించారు.

### సాంబశివపేట కరెంట్ ఆఫీస్ రోడ్డులో

## గుర్తు తెలియని మృతదేహం

**గుంటూరు క్రైమ్, మేజర్ న్యూస్ :**



కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని సాంబశివపేట కరెంట్ ఆఫీస్ రోడ్డు మార్గంలో గుర్తు తెలియని వ్యక్తి చనిపోయి ఉన్నట్లు వచ్చిన సమాచారం మేరకు కొత్తపేట ఎస్ ఐ డి రమేష్ సంఘటన స్థలానికి చేరుకొని మృతుడి వివరాలకై విచారించారు. మృతుడి గురించి చుట్టుపక్కల వారిని విచారిం చినా ఆచూకీ తెలియకపోవటంతో మృతదేహాన్ని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని ఆచూకీ తెలిసిన వారు కొత్తపేట పోలీస్ స్టేషన్ నందు తెలియపరచవలసిందిగా కోరారు. సమాచారం అందెంచే వారు 0863-2221815 8688831320కి ఫోన్ నెంబర్ సమాచారం అందించాలని ఎస్ఐ డి.రమేష్ సోమవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

### దొడ్లేరు గ్రామంలో 29న నియోజకవర్గ మెగా జాబ్ మేళా

క్రోసూరు, మేజర్ న్యూస్

పెదకూరపాడు నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఆధ్వర్యంలో ఈ నెల 29వ తేదీన మండలంలోని దొడ్లేరు గ్రామంలో ఉదయం 9 గం.ల నుండి మెగా జాబ్ మేళా నిర్వహించబడుతుందని మండల టీడీపీ అధ్యక్షులు గుడిపాడు భాషా తెలిపారు. ఈ జాబ్ మేళాను పెదకూరపాడు నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగ యువతీ, యువకులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా అయన కోరారు.

# సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

## స్వర్ణకారులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమం

**మంగళగిరి మేజర్ న్యూస్ :**

మంగళగిరి పట్టణంలోని బైపాస్ రోడ్ లోని ధనలక్ష్మి గోల్డ్ క్లస్టర్, గుంటూరు జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షుడు పారేపల్లి మహేష్ ఆధ్వర్యంలో ఆయన కార్యాలయంలో స్వర్ణకారులకు సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఫౌండేషన్ ఆఫ్ ఎమ్మెస్‌ఎంఇ క్లస్టర్ మేనేజర్ రాజ్ కుమార్, విశ్వకర్మ స్వర్ణకార సొసైటీ అధ్యక్షుడు డీ శ్రీనివాస్, స్వర్ణకార డైరెక్టర్ రామారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ల పట్ల స్వర్ణకారులు అపరమ్మత్తంగా ఉండాలని వారు అన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా బ్యాంక్ ఆన్లైన్ మోసాలు, సోషల్ మీడియా, ఫేక్ ఫోన్ కాల్స్, వాట్సాప్ లింకులు, పట్ల జాగ్రత్తగా ఉండాలని వారు సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని దుర్వినియోగం చేస్తూ వ్యక్తిగత సమాచారంతో సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని అటువంటి వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలని వారు అన్నారు. వ్యక్తిగత సమాచారం చోరీ చేయడం ఆర్థిక నష్టాలు కలిగించడం వంటి ఘటనలు ఎక్కువగా జరుగుతున్నాయని, పరిజ్ఞానాన్ని దుర్వినియోగం చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు అన్నారు. అంతేకాక రోజు వారి వాడే మొబైల్, లాప్టాప్, ద్వారా మన డేటా ని హ్యాక్ చేసి పలు రకాల ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు తెలిపారు. సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండటానికి డయేషన్ ఫౌండేషన్ గూగుల్ సహకారంతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు స్వర్ణకారు సంక్షేమ సంఘం



జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకారులు, తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ వెల్ఫేర్ డీడీ మధుసూదన్ అవినీతి అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

## గుంటూరు జిల్లా కలెక్టర్ నాగ లక్ష్మికి ఏఐఎస్ఎఫ్ వినతి

**గుంటూరు, మేజర్ న్యూస్ :**
గుంటూరు జిల్లా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గుంటూరు కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బి యశ్వంత్ మాట్లాడుతూ గుంటూరు జిల్లా సోషల్ వెల్ఫేర్ డిడి మధుసూదన్ రావు పై అవినీతి ఆరోపణలు ఉన్నాయని గతంలో కూడా అతనిపై ఏసీబీ కేసు నమోదు చేయడం జరిగిందని, కేసు ముగిసే వరకు ప్రధాన బాధ్యతలు ఇవ్వకూడదని నిబంధన ఉన్నా కూడా ఆనాడు జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్‌గా ఉన్న వారితో మాట్లాడుకొని సోషల్ వెల్ఫేర్‌తో పాటు బీసీ వెల్ఫేర్, గిరిజన సంక్షేమ శాఖల ఇన్చార్జిగా బాధ్యతలు తీసుకున్నారని ఆరోపించారు. ప్రతి నెలలో కనీసం 20 హాస్టల్స్ పర్యవేక్షించి విద్యార్థుల సమస్యలు తెలుసుకోవాల్సి ఉన్నా అలా జరగడం లేదన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా కలెక్టర్, రాష్ట్ర అధికారులను కలిసి ఫిర్యాదు చేసి చాలా రోజులు దాటిన ఇంతవరకు విచారణ చేయలేదంటే సామాన్యులకు ఈ అధికారులు ఏం న్యాయం చేస్తారు అనే ప్రశ్న ప్రజల్లో చర్చ జరుగుతుందని. ఇప్పటికైనా అధికారులు సమగ్ర విచారణ చేయాలనీ డిమాండ్ చేశారు. రాష్ట్ర ఉపాధక్షురాలు బాల నవ్యశ్రీ మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు గుంటూరు జిల్లాకు వచ్చి సుమారుగా నాలుగు సంవత్సరాలు దాటిన హాస్టల్స్ పై పర్యవేక్షణ చేయకుండా కాలయాపన చేయడం దీనికి సాక్ష్యం ఏమిటంటే ఈ డిప్యూటీ డైరెక్టర్ ఈరోజు వరకు కమిషనర్ కార్యాలయానికి ఒక్క ఇన్స్పెక్షన్ రిపోర్ట్ గాని టూర్ డైరీ గాని సమర్పించకపోవడమేనన్నారు.




పరివర్తన భవనం లో సుమారు 360 మంది విద్యార్థులు ఉన్నప్పుడు వారి కేర్ కోసం ఇద్దరు వార్డెన్స్ నియమించాలి. అలా చేయకుండా ఒకరిని మాత్రమే కేటాయించారు. విద్యార్థులు లేరని నెపంతో వసతి గృహాలను మూసివేసి అక్కడ పనిచేస్తున్న వార్డెన్స్ ని ఖాళీగా ఉన్న హాస్టల్స్ కు కేటాయించకుండా ఆఫీస్ వర్క్ పేరుతో పని చేయిస్తున్నారని ఆరోపించారు . పరివర్తన భవన్ విధులు నిర్లక్ష్యం చేయడం వలన రెండు రోజుల క్రితం సస్పెండ్ చేశారు. కాబట్టి తక్షణమే డీడీ మధుసూదన్ రావు ను జిల్లా బాధ్యతలు నుంచి తొలగించాలని గుంటూరు జిల్లా కలెక్టర్ నాగ లక్ష్మికి మెమోరాండం అందచేశారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు సాయి, జ్యోతిక, అజయ్, వెంకట్, దిలీప్, రాజు, పవన్, భాస్కర్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# వర్సిటీ మహిళా హాకీ జట్టు ఎంపిక



**ఏ ఎన్ యు / పెదకాకాని, మేజర్ న్యూస్:-**
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ మహిళల హాకీ జట్టు ఎంపిక చేసినట్లు వ్యాయామ విద్య కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య పి. జాన్సన్ తెలిపారు. ఈ జట్టు ఈనెల 26 నుంచి తమిళనాడు లోని భారతీ దాసన్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో అన్న స్టేడియం లో జరిగే సౌత్ జోన్ మహిళల హాకీ పోటీల్లో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 16న హాకీ జట్టు ఎంపికలు జరిగాయి. ఈ ప్రక్రియలో ముప్పాళ్ళలోని ధనలక్ష్మి వ్యాయామ విద్య కళాశాల, గుంటూరు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన క్రీడాకారిణులు పాల్గొన్నారు. 18 మంది క్రీడాకారిణిలను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ జట్టులో బి. నీరజ, కె .లక్ష్మీ సౌజన్య, పి. రాజేశ్వరి, ఎం. తులసి,కే. చిన్ని, ఈ. మీనా, సిహెచ్. నీలిమ, ఆర్. ధనలక్ష్మి, బి. కాంచన, జె. దర్శిని, ఎం. నాగవినిల, ఎస్ కే. ఫాతిమా బిబి, ఏ. గుహంబిక, వి. పుష్ప, బి. కావ్య, డి. దివ్య, కే. అనూష, ఆర్. అనిత లు ఉన్నారు. ఈ జట్టుకు మేనేజర్ గా ఆర్ వి శశికుమార్, కోచ్ గా జే. ఉదయకిరణ్, అసిస్టెంట్ కోచ్ గా రాఘవేంద్రరావు వ్యవహరిస్తారని జాన్సన్ తెలిపారు. జట్టుకు ఇన్చార్జి వీసీ ఆచార్య కే. గంగాధరరావు, ఇన్చార్జి రెక్టార్ ఆచార్య కె .రత్న షీలా మణి, ఇన్చార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలంలు శుభాకాంక్షలు తెలియజేశారు.

# పీవీ నరసింహారావు వర్ధంతి నివాళులర్పించిన బ్రాహ్మణ సంఘాలు



**వినుకొండ, మేజర్ న్యూస్:**
సోమవారం వినుకొండ పట్టణంలో 'బ్రాహ్మణ భవన్' లో వినుకొండ నియోజకవర్గ "బ్రాహ్మణ సేవా సంఘం' ఆధ్వర్యంలో మాజీ ప్రధాని, భారతరత్న, "పి.వి నరసింహా రావు" వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అందించటం జరిగింది. ఈ కార్యక్రమం లో బ్రాహ్మణ సంఘ పెద్దలు పి.వి. సురేష్ బాబు, గాలి శ్రీనివాసరావు, మంత్రిరాజు సత్యనారాయణ, పట్టణ పురోహితులు యడవల్లి శ్రీనివాస శర్మ, అన్నాప్రగడ వెంకటేశ్వరరావు, భాగవతుల రవికుమార్,శర్మ మాస్టర్ (గాయత్రీ స్కూల్) గుంటి ఆంజనేయ దేవస్థానం అర్చకులు నారాయణం ఆనందా చార్యులు తో పాటు వినుకొండ బ్రాహ్మణ సేవా సంఘ అధ్యక్షులు శివకుమార్,ప్రధాన కార్యదర్శి చంద్ర శేఖరశర్మ, కోశాధికారి హనుమంతరావు తదితరులు ఘనంగా నివాళులు అందించారు.. ఈ సందర్భంగా సంఘ పెద్దలు pv సురేష్ బాబు మాట్లాడుతూ అపర కర్మ సత్రం కి పీవీ నరసింహారావు పేరు పెట్టుకొని పి.వి.బవనంగా సేవలందిస్తూ ఉన్నము శాశ్వత భవనాన్ని ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం ద్వారా జీవీ ఆంజనేయులు సహాయంతో పివి నరసింహారావు జయంతికి ఏర్పాటు చేస్తామని అన్నారు. గాలి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రధానమంత్రిగా దేశానికి సేవలందించిన మహనీయుడని మనందరికీ ఆదర్శమని అన్నారు. భాగవతుల రవికుమార్ మాట్లాడుతూ ఆయన బ్రాహ్మణ కులంలో పుట్టడం మనందరికీ ఎంతో గర్వకారణం అని ఆయన గొప్పతనాన్ని కొనియాడారు.

# బిక్షాటన చేయు వారికి దుప్పట్లు, పులిహోర ప్యాకెట్ల పంపిణి

**వినుకొండ, మేజర్ న్యూస్ :**
శనివారం రాత్రి వినుకొండ పట్టణంలో బిక్షాటన చేయు చున్న యాచకులకు, నిరాశ్రయులకు యంగ్ స్టార్స్ హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు, పులిహోర ప్యాకెట్ల పంపిణి కార్యక్రమం చేపట్టారు.. ఫౌండేషన్ అధ్యక్షులు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా వినుకొండ లో విపరీతమయిన చలి తీవ్రత పెరుగుతున్న కారణంగా మా ఫౌండేషన్ తరుపున ఈ సేవ కార్యక్రమం చేపట్టాము అని ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేశామని మరెన్నో కార్యక్రమాలు చేపట్టబోతున్నామని అయన తెలిపారు. పులిహోర ప్యాకెట్ల కు సహకారం అందించిన పెనుమల బాలరాజుకు ధన్యవాదములు తెలియచేసారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గుమ్మడి మనోహర్ బాబు, పెనుమల వెంకట్రావు అంబటి అంకారావు, సునీల్ కుమార్, పెనుమల బాలరాజు, అంబటి వెంకటేష్‌లు పాల్గొన్నారు.





# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



**వినుకొండ మేజర్ న్యూస్**
వినుకొండ మండలం జాలలపాలెం గ్రామంలో ఆర్.సి.యం చర్చి నందు సెమీ క్రిస్మస్ వేడుకలు సోమ వారం చర్చి నిర్వాహకులు గ్రామ పెద్దలు కలిసి ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నరగాయపాలెం మాజీ సర్పంచ్ యర్రం అంజిరెడ్డి మరియు గ్రామానికి చెందిన ఉపదేశి కీర్తిపాటి ఇన్నయ్య పాల్గొని కేక్ కట్ చేయడం జరిగింది. అనంతరం అంజిరెడ్డి మాట్లాడుతూ వంకాయలపాటి రామకృష్ణ,వంకాయల పాటి నాగేశ్వరరావులఆధ్వర్యంలో గ్రామం లోని ఎస్సీ కాలనీ నందు క్రిస్టమస్ సందర్భంగా మహిళలకు చీరలు మరియు పండగ సరుకులు పంపిణీ చేయడం జరిగిందని,ఇంత మంచి కార్యక్రమంలో నేను పాల్గొనడం నాకు చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు. ఈ సందర్భగా రామకృష్ణ, నాగేశ్వ రాలను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాలపాటి సుబ్బారెడ్డి,మాజీ సర్పంచ్ కొల్లి వెంకటేశ్వర్లు,బత్తుల శ్రీను, కీర్తిపాటి వెంకటేశ్వర్లు, పిడతల చిన్న వెంకటేశ్వర్లు,గనుపు బాబు,కొమ్మతోటి అంకారావు, పిడతల ఇన్నయ్య,గనుపు విజయరాజు,

# ధనలక్ష్మి కళాశాల విద్యార్థులు సౌత్ జోన్ పోటీలకు ఎంపిక

**ఈపూరు, మేజర్ :** ఈపూరు మండలంలోని ముప్పాళ్ళ గ్రామానికి చెందిన ధనలక్ష్మి వ్యాయామ కళాశాల విద్యార్థులు రెజ్లింగ్ పోటీలలో పాల్గొని గెలుపొంది విశ్వవిద్యాలయ జట్టుకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చుండు వెంకట్రావు ప్రకటన ద్వారా సోమవారం తెలిపారు. వ్యాయామ కళాశాలకు చెందిన ద్వితీయ సంవత్సరం బిపిఈడి చదువుతున్న ఎస్. హిమబిందు డిసెంబర్ 20వ తేదీన జరిగిన పోటీల్లో పాల్గొని విశ్వవిద్యాలయ జట్టుకి ఎంపికైనట్లు,అదేవిధంగా ఎం. వంశీ ద్వితీయ సంవత్సరం బీపీఈడీ చదువుతున్న విద్యార్థి ఈనెల 21, 22వ తేదీల్లో టీజేపీఎస్ కాలేజీలో జరిగిన కోకో పోటీల్లో పాల్గొని విశ్వవిద్యాలయ జట్టుకు ఎంపికైనట్లు తెలిపారు. గురుకాసి యూనివర్సిటీ,పంజాబ్ రాష్ట్రంలో జరిగే పోటీల్లో హిమబిందు పాల్గొనున్నట్లు ఆయన తెలియజేసారు.



అలాగే సెంట్రల్ యూనివర్సిటీ, తమిళనాడు రాష్ట్రంలో జరిగే సౌత్ జోన్ కోకో పోటీల్లో వంశీ యూనివర్సిటీ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు తెలియజేశారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మేదరమెట్ల రామశేషగిరిరావు, అధ్యాపకులు ఆర్.బి నాయక్, సిహెచ్ అరవింద్,ఎం దాస్, కే వంశీలు అభినందించారు.



## ఏపీ ఎమ్మార్పీఎస్ పల్నాడు జిల్లా

# అధ్యక్షులుగా జార్జి

### - జార్జి నియామకం పట్ల హర్షం



**ముప్పాళ్ళ, మేజర్ న్యూస్ :**
ముప్పాళ్ళ మండల కేంద్రానికి చెందిన కందుల జార్జి ఏపీ ఎంఆర్పిఎస్ పల్నాడు జిల్లా అధ్యక్షులుగా ఎంపిక య్యారు. సోమవారం జిల్లా కేంద్రంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దాసరి సువర్ణ రాజు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ మేరకు నియామక పత్రాన్ని ఆయన అందించారు. ఈ సందర్భంగా కందుల జార్జి మాట్లాడుతూ మాదిగ , మాదిగ ఉపకులాలకు రాజ్యాంగ బద్ధంగా రావాల్సిన సమాన వాటాను సాధించడమే లక్ష్యమన్నారు. నామీద నమ్మకంతో పల్నాడు జిల్లా అధ్యక్షులుగా ఆకాశం కల్పించిన సువర్ణ రాజుకి, ఇతర కార్యవర్గానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. జార్జి నియామకం పట్ల మండల నాయకులు, తదితరులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

## అర్జీల పరిష్కారంలో అలసత్వం వద్దు

### - తహసీల్దార్ భవాని శంకర్



**ముప్పాళ్ళ,మేజర్ న్యూస్:**
ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవిన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలపై అలసత్వం వహించకుండా సత్వరం పరిష్కరించేందుకు కృషి చేయాలని క్షేత్రస్థాయి సిబ్బందికి తహసిల్దార్ భవాని శంకర్ సూచించారు సోమవారం ఆయన కార్యాలయంలో అర్జీల పరిష్కారం పై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు ఇప్పటివరకు జరిగిన గ్రామసభల్లో రెవిన్యూ శాఖకు సంబంధించిన అర్జీలపై వీఆర్వోలు సర్వేయర్లు ఇతర సిబ్బందితో ఆరా తీశారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మీ ప్రసాద్ , మండల సర్వేయర్ , రెవెన్యూ ఇన్స్పెక్టర్, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్స్ పాల్గొన్నారు.

## మండలంలో రూ. 6 కోట్లతో పనులు ప్రారంభం



**పిడుగురాళ్ళ, మేజర్ న్యూస్:**
పిడుగురాళ్ల మండల పరిధిలో సుమారు రూ.6 కోట్లతో జలజీవన్ మిషన్ పథకం ప్రారంభం అయినట్లుగా మండల ఆర్డబ్ల్యుఎస్ శాఖ అధికారి సోమయ్య సోమవారం మధ్యాహ్నం పేర్కొన్నారు. జానపాడు గ్రామంలో రూ.3.10 కోట్లతో వాటర్ పైప్ లైన్, వాటర్ ట్యాంక్ నిర్మాణం, తుమ్మలచెరువులో రెండు కోట్ల రూపాయల జలజీవన్ మిషన్ నిధులతో, అయ్యప్ప నగర్ లో 15 లక్షల రూపాయలు జలజీవన్ మిషన్ నిధులతో , కరాలపాడు లో 75 లక్షల రూపాయలతో జలజీవన్ మిషన్ నిధులతో పనులు జరుగుతున్నట్లుగా పేర్కొన్నారు.

## కేంద్ర హెూం మంత్రిపై స్పందనలో వినతిపత్రం

### జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబుకి అందించిన దాసు, కోట సుబ్బు మాదిగ



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్**
భారతదేశానికి అత్యున్నత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ని పార్లమెంట్ సాక్షిగా అవమానించిన కేంద్ర హెూమ్ మంత్రి అమితాషా ని మంత్రి పదవి నుండి భర్తరఫ్ చేయాలని సుబ్బు మాదిగ సోమవారం నరసరావుపేటలో డిమాండ్ చేసారు, ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయవలసినదిగా కోరిన కోట సుబ్బు మాదిగ,అంబేద్కర్, అంబేద్కర్, అంబేద్కర్ అని మాట్లాడుతూ అంబేద్కర్ జపం చేస్తే మీకు పుణ్యం రాదు రాముడు నో కృష్ణుడి ని జపం చేస్తే పుణ్యం వస్తుంది అని మాట్లాడటం జరిగింది అదే పందా లో అమితాషాకి సూటి ప్రశ్న ఒకప్పటి మానవ సమాజం మా జాతులను గుడి కి బడి కి దూరం చేసారు మమ్మల్ని ఆదరించని, వాళ్ళు మాకు దేవుళ్ళు ఎలా అవుతారు మా జాతులను గుడి కి బడికి దూరం చేసిన వాళ్ళు మాకు మనువాదులే మాకు మా అంబేద్కర్ రే మాకు దేవుడు 33 వేల కోట్ల దేవుళ్ళు, దేవతలు ఉన్నా ఈ దేశం లో మా దళిత గిరిజన వర్గాలను అంటరానివారిగా గుడి కి బడికి దూరం చేశారు మా అంబేద్కర్ మాకు దేవుడు అంబేద్కర్ ని అవమానకారంగా అవహేళన గా మాట్లాడిన అమితాషాను మంత్రి వర్గం నుండి వెంటనే భర్తరఫ్ చేయాలని కోరడమైనది.

## మంచినీటి పైప్ లైన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన నల్లమోతు వెంకాయమ్మ



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్**
చిలకలూరిపేట పట్టణంలోస్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాలతో సోమవారం చిలకలూరిపేట పట్టణం లోని స్థానిక 27వ వార్డులో వెంకటేశ్వర స్వామి గుడి దగ్గర మంచినీటి పైప్ లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగినది మున్సిపల్ డి ఈ రహీం మున్సిపల్ ఏఈ అన్సార్ మాజీ కౌన్సిలర్ నల్లమోతు వెంకాయమ్మ నల్లమోతు సాంబశివ రావు( బుజ్జి మేస్త్రి) వార్డు ప్రెసిడెంట్ షేక్ కాలేషా సెక్రెటరీ అందెల సుమంత్ (కన్నా) బూత్ కన్వీనర్లు మారు బోయిన శ్రీనివాసరావు మానేపల్లి సుధాకర్ యువ నాయకులు సింహం సాయి కొండె బోయిన మహేష్ సయ్యద్ అమీర్ భాష పూలా సుబ్రహ్మణ్యం కొర్నేపాటి వాసు వార్డు నాయకులు కార్యకర్తలు మున్సిపల్ సిబ్బంది ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. స్థానిక వార్డు నాయకులు పాల్గొన్నారు.

## పేటలో వాజ్ పాయ్ విగ్రహ ఆవిష్కరణ. ఆదిమూలం గురుస్వామి. నివాసానికి బిజెపి నాయకులు.



**చిలకలూరిపేట మేజర్ న్యూస్**
చిలకలూరిపేట లో మాజీ ప్రధాని వాజ్ పాయ్ విగ్రహ ఆవిష్కరణ 25/12/2024 న వాజ్ పాయ్ శత జయంతి సందర్భంగా కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మచే ఆవిష్కరణ జరుగును. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథులు గా స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు గౌరవ అతిధులుగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురం దేశ్వరి,జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు మరియు ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రొంగల గోపీశ్రీనివాస్, మ్మెల్సీ మర్రిరాజశేఖర్లు పాల్గొనున్నారు. కావున చిలకలూరిపేట పుర ప్రజలు, కూటమి సభ్యులు, బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీ ల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు విచ్చేసి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసినదిగా పల్నాడు జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిమూలం గురుస్వామి కోరతమైనది.

## మండల గ్రీవెన్స్ కు 4 అర్జీలు



**తెనాలి, మేజర్ న్యూస్**
ప్రజాసమస్యల పరిష్కార దిశగా నిర్వహించిన గ్రీవెన్స్కు 4 అర్జీలు వచ్చినట్లు ట్రైనీ కలెక్టర్ స్వప్నిల్ పవార్ జగన్నాద్ తెలిపారు. స్థానిక మండల రెవిన్యూ కార్యాలయంలో సోమవారం ట్రైనీ కలెక్టర్, ఇంచార్జ్ స్వప్నిల్ పవార్ జగన్నాద్ ఆధ్వర్యంలో ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈసందర్భంగా ట్రైనీ కలెక్టర్ ఎస్ పి జగన్నాద్ మాట్లాడుతూ మొత్తం నాలుగు అర్జీలు వచ్చా యని, వీటిలో రెవిన్యు, సర్వే విభాలకు రెండు, పోలీస్ శాఖకు ఒక అర్జీ వచ్చినట్లు తెలిపారు. సమస్యలను నిర్దేశించిన సమయంలో పరిష్కరి స్తామన్నారు. ఈ గ్రీవెన్స్ లొ మండల వ్యవసాయ శాఖ అధికారి జి ప్రేమ్ సాగర్, ఎంపీడీవో కార్యాలయ కార్యదర్శి శ్రీనివాసరావు, వివిధ విభాగాల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్న త్రిదండి చిన్న జీయర్ స్వామి

## స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు



**మంగళగిరి, మేజర్ న్యూస్:**

త్రిదండి చిన్న జియర్ స్వామి సోమవారం మంగళగిరి పట్టణంలో వేంచేసియున్న శ్రీ పానకాల లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళగిరి జాతీయ రహదారి వెంబడి గల బాపూజీ విద్యాలయంలో వైటిఆర్ ట్రస్ట్ అధ్యక్షులు యర్రాకుల తులసీరామ్ యాదవ్ ఆధ్వర్యంలో



ధనుర్మాస మహోత్సవాలను నిర్వహిస్తున్నారు. నెల రోజుల పాటు జరిగే ఈ మహోత్సవాల్లో పాల్గొనేందుకు విచ్చేసిన జీయర్ స్వామి ఈ సందర్భంగా పానకాల లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాలను దర్శించారు. ఎగువ సన్నిధి పానకాల స్వామి, దిగువ సన్నిధి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయాల్లో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు, అర్చకులు జీయర్ స్వామికి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. తొలుత లక్ష్మీ నరసింహ స్వామిని, రాజ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని సారె సమర్పించారు. ఎగువ సన్నిధి పానకాల స్వామి ఆలయంలో పానకం నివేదనగా సమర్పించారు. నూతనంగా నిర్మితమైన మండపాలను పరిశీలించిన ఆయన ఆలయ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను అడిగి తెలుసుకున్నారు. ఆలయ ఈఓ అన్నపరెడ్డి రామకోటి రెడ్డి పూజా కార్యక్రమం ఏర్పాట్లను పర్యవేక్షించారు.

---

## మహాలక్ష్మి దేశభక్తి నేటి విద్యార్థులకు అదర్శనీయం

### - ఎమ్ఇఒ జయంత్ బాబు




**తెనాలి, మేజర్ న్యూస్**

కృషి పట్టుదలతో ఎంచుకున్న రంగంలో ఉన్నతంగా ఎదగాలన్న ఆకాంక్ష మహాలక్ష్మిని బోర్డర్ సెక్యూరిటీ జవాన్ గా తీర్చిదిద్దాయని మండల విద్యాశాఖ ద్వితీయాధికారి జయంత్ బాబు అన్నారు. స్థానిక ఐతానగర్ లోని ఎన్ ఎస్ ఎస్ ఎం ఉన్నత పాఠశాలలో సోమవారం, స్కూలు ప్రధానోపాధ్యాయిని సునీత అధ్యక్షతన, స్కూల్ పూర్వ విద్యార్థిని , పశ్చిమ బెంగాల్లో బోర్డర్ సెక్యూరిటీ జవాన్ గా సేవలు అందిస్తున్న ఎద్దు మహాలక్ష్మి అభినందన సభ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి మండల విద్యాశాఖ ద్వితీయ అధికారి జయంత్ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మహాలక్ష్మి బోర్డర్ సెక్యూరిటీ జవాన్ గా సేవలందించేందుకు ప్రోత్సహించిన తల్లిదండ్రులు అభినందనీయులని అన్నారు. పాఠశాల స్థాయిలో మహాలక్ష్మి ఉన్నతికి తోడ్పడిన ఉపాధ్యాయులను ఎన్ సిసి అధికారులను ఎమ్ఇఒ అభినందించారు. నేటి విద్యార్థులు మహాలక్ష్మిని స్ఫూర్తిగా తీసుకొని, ఎంచుకున్న రంగంలో ఉన్నతంగా ఎదగాలన్నారు. అనంతరం మహాలక్ష్మిని ఘనంగా సన్మానించారు. సత్కార గ్రహీత మహాలక్ష్మి మాట్లాడుతూ, పాఠశాలలో విద్యార్థినిగా నాడు,తనకు సహకరించిన ఉపాధ్యాయులను ఎన్ సిసి అధికారులను గుర్తు చేసుకున్నారు. వారిచ్చిన ప్రోత్సాహమే తనను ఈ స్థాయిలో నిలబెట్టిందని చెబుతు, కళాశాల స్థాయిలో ప్రోత్సహించిన, అధికారులు భాస్కర్, బాలయ్య, తన వెన్నంటి ఉండి తోడ్పడ్డారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ సి సి అధికారులు అనసూయ దేవి, బి వెంకట్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

---

## సైబర్ వలర్ షార్ట్ వీడియో కాంటెస్ట్‌లో నిర్మల ఫార్మసీ విద్యార్థులకు ప్రథమ బహుమతి

**నిర్మల ఫార్మసీ విద్యార్థులు అమూల్య, లిల్లీ ప్రసన్న టీం ను అభినందించిన జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్**

**విద్యార్థులను అభినందించిన మంగళగిరి గ్రామీణ సిఐ వై శ్రీనివాసరావు ఎస్సై చిరుమామిళ్ల వెంకట్**




**మంగళగిరి మేజర్ న్యూస్:**

సైబర్ నేరాలపై అవగాహన వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా షార్ట్ వీడియో కాంటెస్ట్ పోటీలలో నిర్మల ఫార్మసీ కళాశాల విద్యార్థులకు ప్రథమ బహుమతి గెలుపొందినట్లు ఫార్మసీ కళాశాల డాక్టర్ యు శౌరీలు, (ప్రొఫెషనల్ సుపీరియర్ గుంటూరు ప్రావిన్స్), సెక్రటరీ కరస్పాండెంట్ రెవరెండ్ సిస్టర్ జి నిర్మలా జ్యోతి తెలిపారు. సోమవారం గుంటూరు జిల్లా పోలీసు వారి నిర్వహించిన సైబర్ నేరాలపై అవగాహన వారాచోల కార్యక్రమంలో భాగంగా సైబర్ వలర్ షార్ట్ వీడియో కాంటెస్ట్ పోటీలలో మంగళగిరి మండలం ఆత్మకూరు గ్రామంలో గల నిర్మల ఫామ్సీ కళాశాల విద్యార్థులు అమూల్య, లిల్లీ ప్రసన్న టీం, పాల్గొని ప్రథమ బహుమతి గా 25,000 రూపాయలు ప్రశంసా పత్రాన్ని గుంటూరు ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ చేతుల మీదగా అందుకున్నారు.

ఈ కార్యక్రమంలో మంగళగిరి గ్రామీణ సీఐ వై శ్రీనివాసరావు, ఎస్సై చిరుమామిళ్ల వెంకట్, నిర్మల ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాముల రెడ్డి, డాక్టర్ యూస్ స్పందన విద్యార్థులు పాల్గొన్నారు. ప్రథమ బహుమతి పొందిన అమూల్య, లిల్లీ ప్రసన్న టీం కు

ఫార్మసీ కళాశాల డాక్టర్ యు శౌరీలు, (ప్రొఫెషనల్ సుపీరియర్ గుంటూరు ప్రావిన్స్), సెక్రటరీ కరస్పాండెంట్ రెవరెండ్ సిస్టర్ జి నిర్మలా జ్యోతి అభినందనలు తెలియజేశారు.

## ఐదు అంతస్తుల వరకు అనుమతులు అక్కర్లేదు

**మంత్రి నారాయణ వెల్లడి**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



భవన నిర్మాణాల కోసం ఐదు అంతస్తుల వరకు ఎలాంటి అనుమతులు అవసరం లేదని పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేస్తే సరిపోతుందన్నారు. లేఅవుట్, భవనాలకు సంబంధించి మున్సిపాలిటీకి రుసుము చెల్లిస్తే అనుమతులన్నీ ఇస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పట్టణాల్లో రోడ్లు, తాగునీరు, వీధిదీపాలు, వరదనీరు, ఘనవ్యర్థాల నిర్వహణ తదితర అంశాలపై 15 రోజుల్లో డీపీఆర్ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. పాతపన్ను బకాయిల వసూళ్లకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆచార్య నాగార్జున వర్సిటీలో రాష్ట్రస్థాయి కార్యశాల నిర్వహించారు. దీనికి 123 మంది పురపాలక కమిషనర్లు హాజరయ్యారు. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి నారాయణ మాట్లాడుతూ.. నెల్లూరు, కాకినాడ, రాజమండ్రిలో ఘనవ్యర్థాల నిర్వహణకు అనుమతి వచ్చిందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న చర్యలతో చెత్త సమస్య పరిష్కారమవుతోందని చెప్పారు. 2014-2019 మధ్య మున్సిపల్ శాఖ పనితీరు అద్భుతంగా ఉంది. ఈ సమయంలో మున్సిపల్ పన్నులు రూపాయి కూడా పెంచలేదు. ఆ తర్వాత వైకాపా ప్రభుత్వం మున్సిపల్ నిధులను పక్కదారి పట్టించింది. ప్రస్తుతం పనులు చేసేందుకు గుత్తేదారులు ముందుకు రావడం లేదు. సీఎఫ్ఎంఎస్‌తో సంబంధం లేకుండా మున్సిపాలిటీలకే నిధులు కేటాయిస్తాం. 123 మున్సిపాలిటీలకు తాగునీరు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. విశాఖలో వ్యర్థాల నుంచి విద్యుదుత్పత్తి చేసే ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నాం. ఆధునిక సాంకేతికత విధానంలో టిడ్కో ఇళ్ల నిర్మాణం చేపడతాం. వివిధ రాష్ట్రాలు మన నిర్మాణ సాంకేతికత పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నాయి" అని నారాయణ తెలిపారు.

# పిటిషన్లను వెంటనే పరిష్కరించారు

## అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



సిఎంఓ పోర్టల్ లోని పీటీషన్లతో పాటు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన పిటీషన్లు నిర్ణీత గడువు లోపు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. సోమవారం కలక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి , సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ, డిఆర్ఓ ఖాజావలి, డిప్యూటీ కలెక్టర్లు లక్ష్మి కుమారి , గంగరాజు ప్రజల నుండి 155 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి మాట్లాడుతూ ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యతగా పరిష్కరించాలన్నారు. పిటిషన్ దారుల దరఖాస్తులను గుణాత్మకంగా పరిశీలించి వారి సంతృప్తి స్థాయిని పెంచే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. బియాండ్ ఎస్ ఎల్ ఏ లో వున్న పీటీషన్లు ముందుగా పరిష్కరించి ఇకపై బియాండ్ ఎస్ ఎల్ ఏ లోకి వెళ్ళకుండా ఎప్పటికప్పుడు దరఖాస్తులు పరిష్కరించాలన్నారు. తమ సమస్యల పరిష్కారానికి పిటిషన్లు అందించేందుకు వచ్చిన దివ్యాంగుల పిటీషన్లను జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి దివ్యాంగుల వద్దకే వెళ్ళి స్వయంగా స్వీకరించారు. శాఖల వారీగా పెండింగ్ దరఖాస్తులను జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ సమీక్షించి సూచనలు చేసారు. ఫిర్యాదుల పరిష్కారాన్ని నిర్ణీత గడువు లోపు ఎట్టి పరిస్తితుల్లోను పరిష్కరించాల్సి వుందన్నారు. కోర్టు కేసులకు సంబంధించి సమీక్షిస్తూ గౌరవ కోర్టులకు ఎప్పటికప్పుడు కౌంటర్లు దాఖలు పరచాలన్నారు. ఎలాంటి పరిస్థితుల్లో కూడా కేసు కంటెమ్ట్ వరకు వెళ్ళకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డ్వామా పీడీ శంకర్, పంచాయితీ రాజ్ ఎస్. ఇ బ్రహ్మయ్య , డియం అండ్ హెచ్ఓ డా. విజయలక్ష్మి , డిఎస్ఓ కోమలి పద్మ , డి సి హెచ్ ఎస్ మయానా మజీదాబి , డిపిఓ బి.వి.నాగ సాయి కుమార్ , డిసిఓ వీరాచారి , జిల్లా వ్యవసాయ అధికారి నున్నా వెంకటేశ్వర్లు , ఎల్ డి యం మహిపాల్ రెడ్డి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి ఫిర్యాదును పరిష్కరించాలి



- **పీజిఆర్ఎస్‌కు 38 వినతులు**
- **జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు వెల్లడి**

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ( పీజిఆర్ఎస్ ) కు వచ్చే ప్రతీ ఫిర్యాదు పరిష్కారం కావాలని జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజల నుండి వినతులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. జిల్లాలోని సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన 38 మంది అర్జీదారులు తమ వినతులను జిల్లా కలెక్టర్, ఇతర అధికారులకు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కారం అవుతాయానే నమ్మకంతో నలుమూల ప్రాంతాల నుంచి అర్జీదారులు ఇక్కడకి వస్తుంటారని అన్నారు. అటువంటి వారి సమస్యలను సావధానంగా విని, సత్వర పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమస్యకు నాణ్యమైన పరిష్కారం చూపాలని, ఆ పరిష్కారంతో అర్జీదారు సంతృప్తి చెందాలని సూచించారు. ఇందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పరిష్కారం చూపాలని ఉద్బోదించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ,జిల్లా రెవెన్యూ అధికారి మురళి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రమైన నకరికల్లు లో నీటి సమస్యపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు



**నకరికల్లు మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన నకరికల్లు లో చుట్టుపక్కల మరియు పల్నాడు ప్రాంతంలో నరసరావుపేట చిలకలూరిపేట పట్టణాలతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు నకరికల్లు నుండి మంచినీరు సప్లై అవుతాయి అలాంటి నకరికల్లు గ్రామంలో బంగ్లా గడ్డ బజారులో మంచినీరు లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలు గత ప్రభుత్వంలో ఆ ఏరియాలో మంచినీరు కోసం ట్యాపులైతే బిగించారు మంచినీరు మాత్రం రావటం లేదు రాకపోవటం వలన ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు సంబంధిత అధికారులు స్పందించి ఆ ఏరియాలో మంచినీరు వచ్చే విధంగా కృషి చేయాలని స్థానికులు కోరుతున్నారు.


## నేటి దినపత్రిక సూర్య పాత్రికేయ బృందం

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

అక్షరాలను ఆయుధాలుగా మలుస్తూ, నిర్భయంగా, నిర్భీతిగా సమాజంలో జరిగే అవినీతి, అక్రమాలను వెలికితీస్తూ పాదర్శకంగా వార్తలు రాస్తున్న "నేటి దినపత్రిక సూర్య" ఉమ్మడి గుంటూరు జిల్లాలో పనిచేస్తున్న మా ఆర్సీ ఇన్‌చార్జిలు, మండల రిపోర్టర్ల వివరాలు ఈ క్రింద ఇస్తున్నాము.

**పి. బాలు (చిన కొండయ్య)** బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777

**జి.శ్రీనివాసరావు** గుంటూరు జిల్లా ఇన్‌చార్జి సెల్ : 9959426987

**ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.)** స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466

**జి.హిరన్మాయి(కన్నల్)** నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి జిల్లా క్రైమ్ రిపోర్టర్

**శేషగిరి రాజు** మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 8341408201

**వై.ఏసుబాబు** గురజాల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 9701250872

**బి.పూర్ణచంద్రరావు** సత్తెనపల్లి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9866246951

**చెవుల రంగారావు** మెడికల్ రిపోర్టర్, గుంటూరు సెల్ : 9490544635

**యం.కృష్ణ** మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9393309149

**వి.రవికుమార్** తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 99083 38200

**డి. చైతన్య** వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9381968453

**వి.లూథర్** నరసరావుపేట రిపోర్టర్ సెల్ : 7799382078

**జి.ఏలియా** ముప్పాళ్ళ రిపోర్టర్ సెల్ : 9392231959

**బి.సాంబశివరావు** రాజుపాలెం రిపోర్టర్ సెల్ : 9949382676

**రమేష్** దుగ్గిరాల రిపోర్టర్ సెల్ : 9866782780

**ఎస్.వెంకటేశ్వర్లు** పెదకాకాని రిపోర్టర్ సెల్ : 9948175840

**కె.నాగరాజు** రిపోర్టర్, గుంటూరు సెల్ : 7799881000

**డి.రమేష్** ఈపూరు రిపోర్టర్ సెల్ : 9110734898

**పి.లక్ష్మీనారాయణ** నూజెండ్ల రిపోర్టర్ సెల్ : 9666474953

**ఎస్.కె. రవూఫ్** శావల్యాపురం రిపోర్టర్ సెల్ : 7989434737

**వి.వెంకట్‌రెడ్డి** బొల్లాపల్లి రిపోర్టర్ సెల్ : 8019199991

**బి.గురవయ్య** వినుకొండ క్రైం రిపోర్టర్ సెల్ : 9908340426

**వి.లక్ష్మీనారాయణ** రెంటచింతల రిపోర్టర్ సెల్ : 8500079075

**పి.వెంకటేశ్వర్లు** దుర్గి రిపోర్టర్ సెల్ : 8185815858

**టి.శ్రీకాంత్** వెల్దుర్తి రిపోర్టర్ సెల్ : 9912818723

**పి.మణికంఠ** మాచర్లటౌన్ రిపోర్టర్ సెల్ : 7013169885

**ఎస్.డి.మహబూబ్** మాచర్ల క్రైం రిపోర్టర్ సెల్ : 9989124898

**పి.అమర్** దాచేపల్లి రిపోర్టర్ సెల్ : 9985646999

**ఎం.కోటేశ్వరరావు** మాచవరం రిపోర్టర్ సెల్ : 6303775169

**డి.మల్లికార్జునరావు** యడ్లపాడు రిపోర్టర్ సెల్ : 8309237441

**రమేష్** క్రోసూరు రిపోర్టర్ సెల్ : 9493148828

**రాజ్‌కుమార్** పిడుగురాళ్ళటౌన్ రిపోర్టర్ సెల్ : 9160218268